13వ పాఠం — డిశంబరు 18-24

# మోషే యొక్క పునరుత్థానము

**సబ్బాతు మధ్యాహ్నము** — **డిశంబరు 18**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : సంఖ్యా 20:1-13; ద్వితీ 31:2; 34:4; 34:1-12; యూదా 9; 1 కొరింథీ 15:13-22.**

**కంఠతవచనము: " అయితే ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషే యొక్క శరీరమును గూర్చి తర్కించినప్పుడు, దూషించి తీర్పు తీర్చ తెగింపక - ప్రభువు నిన్ను గద్దించును గాక అనెను" (యూదా 9).**

ద్వితీయోపదేశ కాండములో మరణము తప్పని మోషే కేంద్రముగా ఉన్నట్లు ఈ త్రిమాసములోని పాఠముల ద్వారా ఆయన జీవితము ఆయన స్వభావము, ఆయన వర్తమానములు ఈ గ్రంథమంతటిలోను కనిపించాయి. ద్వితీయోపదేశకాండము దేవుని గూర్చి మరియు "యామ్ ఇజ్రయేల్" (ఇశ్రాయేలు జనాంగము) యెడల దేవునికున్న ప్రేమను గూర్చి వివరించుచున్నను తరచుగ దేవుడు మోషేను ఉపయోగించుకొని అతని ద్వారా తన ప్రేమను బయలుపర్చుడమే కాకుండా తన ప్రజలైన ఇశ్రాయేలుతో మాటలాడుటకు కూడా దేవుడు మోషేను వినియోగించుకున్నాడు.

ఇప్పుడు మనము ఈ త్రిమాసము యొక్క ముగింపునకు వచ్చాము. ద్వితియోపదేశ కాండములో మనము చేసిన అధ్యయనములకు కూడా ముగింపునకు వచ్చాము. చివరిగా ఈ భూమి మీద మోషే యొక్క జీవితము కూడా ముగింపునకు వచ్చింది.

"మోషే గురించి ఎలెన్ జి వైట్ ఈ విధంగా వ్రాసింది. "ఒంటరిగా తాను మరణించవలసియున్నదని మోషేకు ముందుగానే తెలుసు. ఈ భూసంబంధమైన ఏ ఒక్క స్నేహితుడు అతని యొక్క చివరి గడియలలో ఆయనకు పరిచర్య చేయుటకు అనుమతించబడలేదు. తన కనుల ముందున్న దృశ్యము ఒక తెలియని రహస్యముగాను మరియు ప్రేమించిన తన ప్రజల మధ్య నుండి వేరు చేయబడుట అతనికి ఒక క్రూరమైన శోధన అనిపించింది. ఆయన ఆసక్తి మరియు ఆయన జీవితము తన ప్రజలతో సుదీర్ఘ కాలమును ఉంచుటకు నేర్చుకున్నాడు. ఎటువంటి సందేహము లేని విశ్వాసముతో తనను తన ప్రజలను దేవుని ప్రేమకు మరియు ఆయన కృపకు అప్పగించుకొనెను" – పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 470, 471.

మోషే యొక్క జీవితము మరియు ఆయన పరిచర్య ఎక్కువగా దేవుని స్వభావమును బయలుపర్చినట్లుగ, ఆయన మరణము మరియు పునరుత్థానములో కూడా అది కనిపిస్తుంది.

– డిశంబరు 25, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు ఈ వారమంతయు సిద్ధపడుడి.

**ఆదివారం** **డిశంబరు 19**

## మోషే యొక్క పాపము : భాగము-1

ఇశ్రాయేలు జనాంగము పదేపదే దేవునిని ధిక్కరించి అరణ్యములో సంచరించుచున్నప్పటికి దేవుడు చాలా ఆశ్చర్యకరముగా వారి అవసరతలను తీర్చుచునే యున్నాడు. వారు దేవుని దీవెనలకు అనర్హులుగా ఉన్నప్పటికి దేవుని యొక్క కృప వారి మీద క్రుమ్మరింపబడుతూనే ఉన్నది. నేడు మనము కూడా అయోగ్యులమైనా దేవుని కృపను పొందుతూనే ఉన్నాము. కృపకు యోగ్యులమైనచో ఏవిధముగా అది కృప అనబడుతుంది.

"అరణ్యములో ఇశ్రాయేలీయులకు విస్తారమైన ఆహారమును దేవుడు చాలా అద్భుత రీతిలో అనుగ్రహించాడు. చాలా వేడిగా ఉన్న నిర్మానుష్యమైన ఎడారి ప్రాంతములో నీరు లేకపోతే వారు త్వరగా నశించిపోయేవారే. అటువంటి గడ్డు పరిస్థితిలో దేవుడు తన కృపను చూపించాడు. వారికి నీరు అనుగ్రహింపబడెను. ఆ అనుభవమును పౌలు ఈ విధముగా వ్రాసాడు. "అందరును మోషేను బట్టి మేఘములోను సముద్రములోను బాప్తిస్మము పొందిరి. అందరు ఆత్మ సంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి. అందరూ ఆత్మసంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి. ఆ బండ క్రీస్తే" (1కొరింథి 10:4). అదే విషయముపై ఎలెన్ వైట్ ఈ విధముగా వ్రాసారు."వారి ప్రయాణములో నీరు అవసరమైనపుడు పగిలిన బండ నుండి వారు మకాము చేయుచున్న శిబిరమునకు సమీపముగా ఝుల్లున ప్రవహించెను" –పితరులు మరియు ప్రవక్తలు, పుట 411.

**సంఖ్యా 20:1-13 చదువుడి. ఇక్కడ ఏమి సంభవించినది? మోషే చేసిన పనికి దేవుడిచ్చిన శిక్షను ఏవిధముగా అర్థము చేసుకొనగలము?**

ఒక విధముగా మోషే యొక్క నిరుత్సాహమునకు కారణమును చూడగలము, అర్థము చేసుకొనవచ్చును. దేవుడు వారికి అద్భుత కార్యముల ద్వారా విమోచన కలుగజేసెను. ఎన్నో సూచనలు, క్రియలు జరిగించినప్పటికి వాగ్దాన భూమి యొక్క సరిహద్దుల యొద్ద ఏమి సంభవించినది? అకస్మాత్తుగా నీళ్ళ కొదువు ఏర్పడినది. అదే అదునుగా

ఇశ్రాయేలీయులు మోషేకును మరియు అహరోనుకు వ్యతిరేకముగా కుట్ర చేసియున్నారు. ఇంతకు పూర్వము వారికి అన్ని అవసరాలు తీర్చిన దేవుడు వారికిపుడు నీళ్ళు ఇవ్వలేడా? ఆయన ఇవ్వగలడు మరియు మరొకసారి ఆ కార్యమును చేయగలడు.

అయితే మోషే ఆ బండను రెండుసార్లు కొట్టినపుడు పలికిన మాటలను గమనించండి. "ద్రోహులారా, వినుడి. మేము ఈ బండలోనుండి మీ కొరకు నీళ్ళు రప్పింప వలెనా? అనెను" (సంఖ్యా 20:10) మోషే వారిని ద్రోహులని పిలిచినపుడు ఆయన స్వరములో కోపమును అందరూ చూసారు.

అందరూ తిరుగుబాటు చేయుచున్న సమయములో కోపము రావడం సహజమైనా "మేము ఈ బండలో నుండి మీ కొరకు నీళ్ళు రప్పింపవలెనా?" అని పలికిన మాటల ద్వారా ఆయన గాని లేక ఇతర మానవుడైనను ఆ బండలో నుండి నీళ్ళు రప్పించగలడు. ఆ మాత్రము దానికి వారే కావాలా అనే భావముతో మాట్లాడాడు. తనకు కలిగిన కోపములో దేవుని శక్తి వారి మధ్యన పనిచేయుట వలననే నీళ్ళు లభ్యమవుతాయనే విషయాన్ని ఒక క్షణము మరిచాడు. ప్రజలందరు ఆ విషయాన్ని తెలుసుకొనవలసింది.

**క్షణికావేశములో ఎన్ని సందర్భాలలో కోపమును ప్రదర్శించి యుంటాము? పొరపాటు చేయుటకు బదులు దేవుని దృష్టిలో న్యాయము చేయుట ఏవిధముగా నేర్చుకొనగలము?**

**సోమవారం** **డిశంబరు 20**

## మోషే యొక్క పాపము : భాగము-2

**సంఖ్యా 20:12, 13 చదవండి. మోషే చేసిన పనికి అతడు వాగ్దానభూమిలోనికి ప్రవేశించలేడని దేవుడు చెప్పిన ప్రత్యేకమైన కారణమేమిటి? ద్వితి 31:2 మరియు ద్వితి 34:4 చూడుడి.**

ఈ వాక్యముల ప్రకారము మోషే దేవుని స్థానమును తీసుకొనుట ద్వారా పాపము చేసినట్లే కాకుండా ఇంకా ఎక్కువగానే ఉంది. మోషే వంటి వానికి క్షమించరాని విషయమేమిటంటే అతడు విశ్వాసమును చూపించలేకపోయెను. విశ్వాసము కొదువుగా ఉన్నది. ఇతర మనుష్యుల వలె కాకుండా మోషే మండుచున్న పొద (నిర్గమ 3:2-16) నుండి ప్రారంభమై అనేక విషయాలలో దేవునితో అనుభవమును పొందిన వ్యక్తియైయుండి కూడా వాక్యములో ఉన్నట్లు మోషే "దేవునిని నమ్ముకొనకపోయెను" దేవుని యెడల విశ్వాసలేమిని కనుపర్చాడు.అందుచేత అతడు "దేవునిని పరిశుద్ధ పరచడము లేక దేవుడు పరిశుద్ధుడని గుర్తించడములో అపజయము పొందెను. మోషే నెమ్మదిగా ఉండి దేవుని యెడల ఆయనకున్న విశ్వాసమును మరియు నమ్మకమును యధావిధిగా చూపించియున్న

యెడల తిరుగుబాటు చేయుచున్న ఇశ్రాయేలీయుల యెదుట దేవునిని మహిమపరచి యుండెడివాడు. ఈ ఉదాహరణ ద్వారా నిజమైన విశ్వాసము మరియు విధేయత ఏవిధముగా ఉంటాయో అనే విషయము అర్థమగును.

దేవుడు ప్రత్యేకముగా చేయమని చెప్పిన విషయములో మోషే ఏ విధముగా అవిధేయత చూపించాడో ఇక్కడ గమనించవలెను.

**సంఖ్యా 20:8 చదువుడి. మోషేతో దేవుడు ఏమి చేయమని చెప్పెను. అయితే దానికి బదులు మోషే ఏమి చేసాడు? (సంఖ్యా 20:9-11).**

మోషే దేవుడు ఆజ్ఞాపించినట్లు 'కర్రను తీసుకున్నాడు. ఇంతవరకు బాగుగానే ఉన్నది. (9వ వచనము) అయితే 10వ వచనము ప్రకారము దేవుని యొక్క శక్తి ద్వారా ఆశ్చర్యపర్చు విధముగా నీళ్ళు రావలసిన బండతో మాట్లాడుటకు బదులు మోషే రెండు మార్లు తన కర్రతో ఆ బండను కొట్టగా వెంటనే నీళ్ళు ప్రవహించెను. అవును బండను కొట్టగా నీళ్ళు రావడం అద్భుత కార్యమే. అయితే బండను కొట్టుటకు బదులు కేవలం మాట్లాడినను నీళ్ళు ప్రవహించేవి. అప్పుడు అది ఇంకా ఎక్కువ అద్భుత కార్యంగా ఉండెడిది.

ఆ సందర్భమును బట్టి దేవుడు మోషేపై విధించిన తీర్పు కఠినముగా ఉన్నట్లే అనిపించవచ్చు. ఎందువలనంటే అక్కడ జరిగిన సంఘటనను బట్టి మోషేను వాగ్దానభూమిలోనికి ప్రవేశించనియ్యలేదు. దానికి ఒక తొందరపాటు చర్యయే కారణమైయుంది. ఎంతో కాలమునుండి ఆశతో ఎదురుచూస్తున్న విషయాన్ని పొందలేకపోయాడు.

**మోషేకు సంభవించిన దానినిబట్టి ఇశ్రాయేలీయులు ఏ పాఠమును నేర్చుకొనవలసియుందని మీరు ఊహించుకొనుచున్నారు?**

**మంగళవారం** **డిశంబరు 21**

## మోషే యొక్క మరణము

అనేక శతాబ్దాల క్రితము అబ్రహాముకు దేవుడు చేసిన వాగ్దానము నెరవేరే సమయము దగ్గర పడుచుండగా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న మోషేకు గొప్ప నిరాశ మిగిలింది. వాగ్దాన భూమిలోనికి ప్రవేశించుటకు ఆయనకు దేవుని అనుమతి లభించలేదు. యెహోవా అబ్రామునకు ప్రత్యక్షమై "నీ సంతానమునకు ఈ దేశమిచ్చెదనని చెప్పెను" (ఆది 12:7). ఈ వాగ్దానము మోషే యెడల నెరవేరలేదు.

**ద్వితి 34:1-12 చదువుడి. మోషేకు ఏమి సంభవించినది? ఆయన ఒక ప్రత్యేకమైన**

వ్యక్తి అని చూపించుటకు అతని గూర్చి దేవుడేమి చెప్పెను?

"ఐగుప్తు రాజ్యములో రాచమర్యాదలు పొందుటకు అర్హుడైయుండి కూడా దేవునిచేత ఎన్నిక చేయబడిన ఇశ్రాయేలు జనాంగముతో తన మనుగడ సాగించుటే మంచిదని తలంచి ఆ వైభవమును విడిచి పెట్టాడు. ఇప్పుడు ఏకాంత స్థలములో నిలుచుండి తన జీవితములో ఎదురైన సుఖదుఃఖములు మరియు శ్రమలను గూర్చి పునర్విమర్శనము చేసుకుంటున్నాడు. అరణ్యములో ఇత్రో యొక్క గొఱ్ఱెలమందలను మేపుతూ గడిపిన దీర్ఘకాలము ఒక్కసారి అతనికి జ్ఞప్తికి వచ్చెను. అటువంటి సమయంలోనే మండుచున్న పొదలో దేవదూత కనిపించుట మరియు ఇశ్రాయేలు ప్రజలను విమోచించుటకు దేవుడు చేసిన అద్భుత కార్యములను జ్ఞాపకము చేసుకున్నాడు. దేవుడు ఎన్నిక చేసుకొనిన ప్రజలు ఆయనకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసి అనేక సంవత్సరాలు అరణ్యములో సంచరించుచున్నను, వారి యెడల ఆయన చూపించిన దీర్ఘశాంతమును మరియు కృపనుబట్టి ఆయనకు వందనాలు చెల్లించాడు. గొప్ప సైన్యముగా ఐగుప్తును వీడిన దేవుని ప్రజలలో కేవలం ఇద్దరు మాత్రమే వాగ్దాన భూమిలోనికి ప్రవేశించగలిగారనే విషయము కొంత నిరుత్సాహపరచింది" ఎలెన్ జివైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 471, 472.

ద్వితి 34:4లో దేవుడు అబ్రాహాముకు, ఇస్సాకు మరియు యాకోబులకు వాగ్దానభూమిని గూర్చి చేసిన వాగ్దానమును ఇపుడు మోషేకు చెప్పాడు.

దేవుడు మోషేతో ఇంకా మాట్లాడుతూ "నీ సంతానమునకిచ్చెదనని అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు నేను ప్రమాణము చేసిన దేశము ఇదే. కన్నులార నిన్ను దాని చూడనిచ్చితిని గాని నీవు నది దాటి అక్కడకి వెళ్ళకూడదు" ద్వితి 34:4. దేవుడు చూపించుచున్న వాగ్దాన భూమిని మోయాబు నుండి దాను నుండి నఫ్తాలి వరకు తన దృష్టితో స్పష్టముగా చూడలేకపోవచ్చును. అయితే ఎలెన్ జి వైట్ వ్రాసినట్లు "దేవుడు మోషేకు లోకాతీతమైన దైవదృష్టిని అనుగ్రహించుట వలన వాగ్దాన భూమినివారు స్వతంత్రించుకున్నపుడు మరియు వారు స్వతంత్రించుకొనిన తరువాత ఏవిధముగా ఉంటుందో చూపించాడు.

మోషేను ఉద్దేశించి దేవుడు "నీవు గనుక విధేయుడవై యుండిన యెడల నీవు వాగ్దానభూమిలో ప్రవేశించియుండేవాడివే అని చెప్పి యుండవచ్చును. ఈ వృత్తాంతమంతటిని పరిశీలించిన తరువాత దేవునికి దీనికన్నా మేలైనది తన విశ్వాసుల కొరకు దాచియుంచాడని అర్థమగుచున్నది.

బుధవారం

డిశంబరు 22

## మోషే యొక్క పునరుత్థానము

"యెహోవాకు సేవకుడైన మోషే యెహోవా మాట చొప్పున మోయాబు దేశములో మృతినొందెను. బెత్పయోరు యెదుట మోయాబు దేశములో నున్న లోయలో అతడు పాతి పెట్టబడెను. అతని సమాధి ఎక్కడున్నదో నేటివరకు ఎవరికి తెలియదు" (ద్వితి 34:5,6).

ఇశ్రాయేలీయుల జీవితాలలో కేంద్ర స్థానములో నిలిచిన మోషే, ఆయన రచించిన గ్రంథాలు, ఇశ్రాయేలు దేశములోనే కాదు. నేటి క్రైస్తవ సంఘములోను, నేటి సినగోగులలోను నిలిచి ఉంటాయి. అయితే వీటన్నిటిని విడిచి ఆయన మరణించియున్నాడు.

మోషే మరణించాడు. సమాధి చేయబడినాడు. ఇశ్రాయేలు ప్రజలు దుఃఖించారు. అయితే ప్రకటన గ్రంథములోని మాటలు ఆయనకు వర్తిస్తాయి. "అంతట –ఇప్పటి నుండి ప్రభువునందు మృతి నొందు మృతులు ధన్యులని వ్రాయమని పరలోకము నుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు. వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు" (ప్రకటన 14:13).

మోషే యొక్క జీవిత చరిత్రలో ఆయన మరణము చివరి అధ్యాయము కాదు.

**యూదా 9 చదువుడి. ఇక్కడ ఏమి సంభవించుచున్నది? నూతన నిబంధనలో మోషే కనిపించుటకు గల కారణమును గూర్చి వివరణ ఇవ్వడానికి ఈ వాక్యము ఏవిధముగా సహాయపడుతుంది?**

ఇక్కడ ఒక అస్పష్టమైన దృశ్యము పరిచయము చేయబడినను అందులో ఒక అపురూపమైన విషయము వివరించబడినది. క్రీస్తు తానే మిఖాయేలుగా మోషే యొక్క దేహమును గూర్చి అపవాదితో వాదించుట కన్పిస్తుంది. అది వివాదగ్రస్తము ఏవిధముగా అయింది? మోషే ఒక పాపి. అందులో అనుమానమేమియులేదు. దేవునికి చెందిన మహిమను ఆయన తీసుకొని పాపము చేసిన వాడయ్యాడు. అది ఆయన చివరి పాపము. అటువంటి పాపమునే లూసిఫర్ చేయుట వలన అతడు పరలోకమునుండి పడద్రోయబడ్డాడు.

"మేఘ మండలము మీదికెక్కుదును. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివి గదా? (యెషయ 14:14). క్రీస్తునందు వాగ్దానము చేయబడిన పునరుత్థానమును బట్టి ఇప్పుడు క్రీస్తు మోషే యొక్క దేహమును కోరుకున్నాడు. ఈ విషయమై క్రీస్తుకు అపవాదితో వాదము ఏర్పడినది.

ధర్మశాస్త్రమును మీరిన పాపియైన మోషే కొరకు క్రీస్తు అట్లు ఎలా చేయగలడు? దానికి

కేవలము సిలువ మాత్రమే జవాబైయుంది. పశువులను బలిగా అర్పించినపుడు, ఆ బలియర్పణ భవిష్యత్తులో క్రీస్తు యొక్క మరణమునకు సాదృశ్యముగా చూపుతుంది. అందుచే దేవుడు సిలువవైపు చూచుచు పునరుత్థానము చెందవలసిన మోషే యొక్క దేహమును కోరుచున్నాడు. అయితే పాప ఫలితాన్ని బట్టి మోషే సాతాను అధికారము క్రిందకు వచ్చుచున్నాడు. మోషే తన స్వంత యోగ్యతలనుబట్టి న్యాయపరముగా మరణమునకు బంధీగా ఉండవలసిన వాడైయున్నాడు అయితే అతడు శాశ్వతమైన జీవితమునకు విమోచకుని ద్వారా అర్హత పొందియున్నాడు. మోషే సమాధి నుండి పునరుత్థానుడై మహిమతో విమోచకుని ద్వారా దేవుని పట్టణమునకు ఆరోహణమయ్యాడు" – ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 479.

**మోషేకు సంబంధించిన వివరణ ప్రకారము రక్షణ ప్రణాళిక యొక్క లోతును గూర్చి అర్థము చేసుకొనుటకు అనగా సిలువ ముందే మోషేని నిత్యజీవమునకు వేచియుండేవాడని అర్థము చేసుకొనుటకు ఆ వివరణ ఎట్లు సహాయపడుతుంది?**

గురువారం **డిశంబరు 23**

## మనందరి పునరుత్థానము

నూతన నిబంధనలో మోషేను గూర్చి వ్రాయబడిన ప్రత్యేకతలను బట్టి చూచిన యెడల ఆయనను వాగ్దాన భూమిలోనికి ప్రవేశమును నిరాకరించుట ఒక పెద్ద శిక్షగా కనిపించుటలేదు. భూసంబంధమైన కానాను దేశము తరువాత భూ సంబంధమైన యెరూషలేములో జీవించుటకన్నా (ఈ ప్రాంతములో యుద్దము దండయాత్రలు, వేదనలకు ప్రసిద్ధి అని చరిత్ర తెలియజేస్తుంది). ఆయనకు "పరలోకపు యెరూషలేము" (హెబ్రీ 12:22) ఇప్పుడైతే తన గృహముగా నియమించబడినది. నిశ్చయముగా అది మిక్కిలి మేలైన గృహమైయున్నది.

మోషే మృతులలో నుండి పునరుత్థానుడైన మొదటి వ్యక్తి అని ఒక దృష్టాంతముగా బైబిలులో పేర్కొనబడింది. హనోకు మరణమును చూడకుండానే పరలోకమునకు దేవుడు కొనిపోయెను (ఆది 5:24). అదే ప్రకారము మరణమును చూడకుండానే ఏలియా పరలోకమునకు ఆరోహణమాయెను (2రాజులు 2:11). అయితే బైబిలులో వ్రాయబడిన సంగతులను బట్టి నిత్యజీవమునకు పునరుత్థానుడైన వాడు మోషే మొదటివాడు.

మోషే సమాధిలో ఎంతకాలము నిద్రించాడో మనకైతే తెలియదు. అయితే ఆయనకు సంబంధించి అది ఆలోచించవలసిన విషయమేమి కాదు. మరణములో అతడు తన కన్నులను మూసెను. ఆ స్థితిలో మూడు గంటలున్నాడా లేక 300

సం॥రాలున్నాడా అని చూస్తే ఆయన మట్టుకు ఆ రెండు సమానమే. చరిత్ర అంతటిలో మరణించిన వారందరికి మోషే పొందిన అనుభవము వంటిదే సంభవిస్తుంది. వేరేవిధముగా ఉండదు. మరణములో మన నేత్రములు మూయబడును. అటు తరువాత మనకు తెలిసేది యేసు యొక్క రెండవ రాకడ లేక చివరి తీర్పు అవుతుంది (ప్రకటన 20:7–15) చూడుడి.

**1 కొరింథి 15:13–22 చదువుడి. ఇక్కడ కనిపించే గొప్ప వాగ్దానము ఏమిటి? పునరుత్థానము సంభవించే వరకు మృతులు క్రీస్తునందు నిద్రిస్తారనే విషయమును మనము అర్థము చేసుకుంటేనే పౌలు మాటలు అర్థమవుతాయి.**

పునరుత్థానమునకు సంబంధించిన నిరీక్షణ లేనిచో మనకు అసలు నిరీక్షణే ఉండదు. పునరుత్థానము ఉంటుందనే అభయము లేక పూచీ క్రీస్తు యొక్క పునరుత్థానము వలన లభిస్తుంది. మన పాపాలకు "శుద్దీకరణ" క్రీస్తు చేస్తాడు (హెబ్రీ 1:3). క్రీస్తు మన బలి పశువుగా సిలువ మీద తన ప్రాణమును అర్పించెను. మృతులలో నుండి లేచెను. మనకు పునరుత్థానముందని ఆయన పునరుత్థానమే పూచీ ఇస్తుంది. మరణించిన వారిలో పునరుత్థానమైనవాడు మోషే మొదటివాడైనాడు. అతడు కూడా క్రీస్తు పునరుత్థానమును బట్టి పునరుత్థానుడయ్యాడు. అదేవిధముగా మనము కూడా లేపబడుదుము.

ఆ విధముగా "విశ్వాసము ద్వారా రక్షింపబడుదురు" అనే మొదటి మాదిరి మోషే యందు మనకున్నది. మోషే తప్పిదములు చేసినప్పటికిని దేవునియందు విశ్వాసము, నమ్మకము మెండుగా అతని జీవితములో కనిపించినవి. ఆయన కలిగియున్న విశ్వాసము వంటి విశ్వాసమునే తన ప్రజలైన ఇశ్రాయేలీయులు కలిగియుండాలని తద్వారా దేవుని యొక్క కృపకు పాత్రులవ్వాలని ద్వితియోపదేశకాండములో మోషే చేసిన విజ్ఞాపన కనిపిస్తుంది.

**ఆ దేవుడే మన దేవుడు. వారిని పిలిచినట్లుగానే విశ్వాసము కలిగియుండాలని మనలను పిలుచుట లేదా?**

**శుక్రవారం** **డిశంబరు 24**

## అదనపు అధ్యయనము

"ఈ బండ నుండి మేము మీకు నీళ్ళు తేవలెనా?" అని వారు కోపముతో మాట్లాడినప్పుడు వారిని వారు దేవుని స్థానములో పెట్టుకొని, ఆశక్తి వారిలో ఉన్నట్లు మానవ బలహీనతను మరియు ఉద్రేకమును కనుపర్చారు. నిరంతరము ఇశ్రాయేలు

జనాంగము సణుగుడుకు, తిరుగుబాటుకు విసుగు చెందిన, దైవ బలమును తోడుగా తీసుకొనకపోవుట వలన మోషే మానవ బలహీనతను ప్రదర్శించాడు. పవిత్రముగాను, స్థిరముగాను, నిస్వార్థముతో అప్పటి వరకు తన పరిచర్యను ముగించుటకు చివరి దశకు చేరిన వ్యక్తి తనను తాను గెలువలేకపోయాడు. ఇశ్రాయేలు జనాంగము యెదుట ఎవరినామమునైతే మహిమపర్చాలో అదే జనాంగము యెదుట దేవుని నామమును అగౌరవపర్చాడు" – ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలు పుట 418.

"రూపాంతరము చెందే కొండ మీద పరలోకమునకు ఎత్తబడిన ఏలియాతో పాటు మోషే కూడా హాజరయ్యాడు. తండ్రియైన దేవుని యొద్ద నుండి తన కుమారుని యొద్దకు వెలుగును మరియు మహిమను తీసుకొని వచ్చే వారినిగా వారిరువురు పంపబడినారు. ఆవిధముగా ఎన్నో శతాబ్దాలకు పూర్వమే మోషే చేసిన ప్రార్థన ఆవిధముగా నెరవేరినది. ఇశ్రాయేలుకు చేయబడిన వాగ్దానములన్నియు నెరవేరినవని సాక్ష్యమిచ్చుటకు ఒక సాక్షిగా, దైవ సంబంధమైన కొండ మీదికి అతడు దిగివచ్చాడు. అతడు పరలోకములో గొప్పగా గౌరవింపబడినవాడు"–ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 429.

## చర్చనీయాంశములు

1. మోషే మరణించిన తరువాత కొద్దికాలమునకే పునరుత్థానుడై పరలోకమునకు తేబడెను. అయితే ఇశ్రాయేలు జనాంగము మధ్య సంభవించుచున్న భయంకరమైన విషయాలకు మోషే సాక్షిగా ఉండవలసి వచ్చెను. క్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందు ఈ భూమి మీద కొన్ని శ్రమలు అనుభవించి మనము పునరుత్థానమవడమనునది ఎంత భాగ్యము. మోషే అనుభవించిన దానికన్నా ఏవిధముగా ఇదొక గొప్ప దీవెనగా ఉంటుంది?

2. మోషే యొక్క మరణము, తరువాత ఆయనకు సంబంధించిన పునరుత్థానము ద్వారా నూతన నిబంధనలో వ్రాయబడినట్లు మనము ఏమి నేర్చుకొనగలము?

3. విశ్వాసము ద్వారా జీవించుట మరియు విశ్వాసము ద్వారా రక్షింపబడుట అనే విషయాలలో మోషే యొక్క జీవిత వృత్తాంతము ద్వారా క్షణికావేశమును బట్టి ఏమి సంభవిస్తుందని మనము నేర్చుకొనగలము?

❖❖❖

# Notes :

# Notes :